



# వయసు చెడ్డది

వి.యస్.ఆర్.శాస్త్రి

పనులు ముగించి పిల్లలు, పెంచెలన్నీ సర్దుకొని, తలుపులు గడివెట్టి, దీపమార్పేసి, పార్వతమ్మయిన పార్వతి పడకమీదకు చేరడం ఒకేసారి జరిగాయి. తన ప్రక్కమీది బుజ్జిగాడ్ని దగ్గర పదుకోబెట్టి, చేయి వేసుకొందా మని చెయ్యి వెయ్యగానే కదిలి కళ్ళు తెరిచాడు వాడు.

'బుజ్జీ! ఇంకా నిద్రపోలా?' అడిగింది పార్వతి ఆప్యాయంగా. తన ప్రశ్న వెనుకనున్న ఆత్రపాటు, స్వరం లోని మార్పు ఆమెను ఆశ్చర్యపరచాయి.

'నువ్వేమో ఇంతాలస్యం చేస్తావు. నాకేమో నిద్దరొస్తోంది.' అన్నాడు వాడు ఫిర్యాదుగా.

'అయితే నిద్రపో మరి.' వీపును నిమురుతూ అంది పార్వతి.

'మరి కథ చెప్పవా?' వాడు బిగువుగా అన్నాడు.

'అయ్యో. మరిచానురా. నిన్న ఎంత వరకు చెప్పాను మరి?'

'బంగారు పిట్టను వెతుక్కోవ్వేందుకు తోటవాడి చిన్న కొడుకు బయలు దేరాడు.'

'ఆఁ! అయితే అక్కడి నుంచి విను.' అంటూ మొదలు పెట్టింది పార్వతి. 'పోగా పోగా వాడిక్కాడ అడివి మార్గం తగిలింది. వాడలాగే మూడు పగళ్ళు, మూడు రాత్రులు పోయి మంత్రాల మర్రి చెట్టు క్రింద నిద్రపోయి లేవగా, చెట్టు తొర్రలోంచి వేటకుక్క బయట కొచ్చింది...'

అడ్డం వచ్చాడు బుజ్జి. 'వేట కుక్క కాదమ్మా, గుంటనక్క కదూ!'

తాను పరధ్యానంగా చెప్పిన తప్పు బుజ్జి సవరించే సరికి తెలివి తెచ్చు కొంది పార్వతి. 'అవును బాబూ. నక్కే. నక్క కన్పించిందిగా. వాడు అన్నల్లా వదిలేయకుండా దాన్ని ఒక్క బాణంతో పడగొట్టాడు...' మళ్ళీ అడ్డం వచ్చాడు బుజ్జి. 'కాదమ్మా! వాళ్ళన్నలు దాన్ని కొట్టారు. అందు కని అది దారి చెప్పలేదు.' అంటూ గుర్తు చేశాడు.

'అవును బాబూ, నీకంతా బాగా జ్ఞాపకం ఉంది. నా బాబు కదూ! ఏది అయ్యేటి ముద్దియ్యి.' అంటూ ముద్దు పెట్టుకో బోయింది. తల్లి గారాబంతో వాడు తృప్తి పడలేదు. 'ముందు కథ చెప్పమ్మా!' అంటూ గునిశాడు.

'సరే విను.' మళ్ళీ మొదలెట్టింది పార్వతి. 'ఆ నక్కను కొట్టబోయే సరికి, అదేమో, మనిషి భాషలో, 'బాబూ! నన్ను కొట్టకు, బంగారు పిట్ట ఉండే దేవ మామిడి చెట్టుకు దారి చెబుతా'నంది. అప్పుడు సరేనని, తోట వాని చిన్నకొడుకు దాన్ని విడిచి పెట్టే సరికి, 'ఈ దారంటా వెళ్ళితే ఓకొండ అడ్డం వస్తుంది. ఆ కొండ అవతలే అందాలరాణి ఉండే అద్దాలమేడ. ఆ యింటి పెరట్లో దేవ మామిడిచెట్టుం టుంది ... చిన్నవాడా ! చిన్నవాడా ! ! మరేమో! కొండెక్కి దిగితే క్రోసెడు

దూరం. కాని దారిలో తేళ్ళుంటాయి, పాములుంటాయి, పులులుంటాయి, సింహాలుంటాయి. గడపరాని గండాలుంటాయి. చుట్టూ తిరిగి వెళ్తే చక్కని బాటమీద ముప్పై మూడు యోజనాలుంటుంది. నీయిష్టం మరి' అంది. 'వింటున్నావా?' అంటూ ఆగింది పార్వతి.

బుజ్జి దగ్గర్నించి సమాధానం లేదు. తిరిగి చూచేసరికి, నిద్రలో మునిగిపోయున్నాడు. సంతృప్తిగా నిశ్వసించింది పార్వతి.

గంగుమంది గడియారం. పదిన్నర! ఒత్తిగిలి పడుకొంటున్నట్టు ప్రక్కకు తిరిగి భర్త పడుకున్న మంచం వైపోకసారి చూచిందామె. కళ్ళు మూసుకొని కదలకుండ పడుకున్నాడతడు. కనుబొమలు ముడివడి ఉన్నాయి. ఆయనలోని ఆలోచనలు, ఆందోళనలు అలవాటయినవే తనకు.

ఊళ్ళో యింకా సందడి అణగిపోలేదు కాబోలు దూరంగా అస్పష్టంగా ఏదో కలకలం. అప్పుడప్పుడు రిక్షా వాళ్ళు కొట్టే గంటలు, ఉండి, ఉండి, కుక్కల అరుపులు ఆ వీధిలో నిశీధిలో నైశ్శబ్ద్యానికి ప్రతీకలు. అప్పుడే కురిసి వెలసిన వర్షంతో జలమయమై ఉన్న వీధిలో నీటిని చిలికి చిందకొట్టుకూ ఓ కారు ఆమె మనసులో కూడా ఏవేవో ఆలోచనల్ని చిందకొట్టి హృదయ చలనాన్ని నిలిపి వేసిందొక్క క్షణకాలం...

కాని, ఆ కారలాగే సాగిపోయింది. నెమ్మదిగా తేరుకొని కదల సాగిందామె హృదయం. చలిగాలి రివ్వున వీస్తోంది. మళ్ళీ పెద్దపెట్టున వాన వచ్చేలా ఉంది. ముసురుకొని రాబోతున్న తుఫాను ముందరి నిస్తబ్దమైన, నిశ్చేతనమైన భయంకర ప్రశాంతత రూపు దిద్దుకొంది.

డాక్టరు కృష్ణమూర్తికి చీటీ వ్రాసి పంపి, తన గుండెంమీద బరువు దించుకొన్నానని తేలికపడి ఊపిరి పీల్చింది తను. ధైర్యంతో సాహసం చేసి, అదృష్టాన్ని పరీక్షించుకొంటున్నానని సంతృప్తి చెందింది. కాని, అదంతా భ్రమ అని తెలుసుకొనేందుకు ఆట్టే సేపు పట్టలేదు. తను కుదుర్చుకొన్న స్థయిర్యం కదలి పోసాగింది, భర్త ముఖంలోకి చూచినప్పుడల్లా...

'ఆయన కదిలినట్టున్నారు' మరుక్షణం 'కిర్రు' మని ఆలోచనా ప్రవాహానికి కాని కట్ట వేసింది. ఆమెలో ఏదో తెలియని భయం ఆవహించి వణికిపోయింది. ఒక వేళ ఆయనింకా నిద్రపోవడం లేదేమో! తనలో చెలరేగే ఆలోచనల్ని పసికట్టలేరేమో!

పసికట్టే మాత్రం ప్రమాదమా? తన రహస్యాన్ని అంతరాంతరాల్లో దాచుకోవాలని జాగ్రత్తగా మసలుకోవాలని అనుకొన్న రోజు అరునెల్ల నాటిది. ఆ రోజునుండి ఈరోజు వరకు...

మళ్ళీ కిర్రుమంది మంచం. మళ్ళీ యోసారి గుండె ఝల్లుమంది. ధైర్యం తెచ్చుకొన్నానని సంతృప్తి చెందిన క్షణాన్నే అధైర్యం ఎక్కడినుంచి వస్తోంది? తాను తెగించి తీసుకొన్న నిర్ణయం ఎందుకల్లా భయాందోళనల్లో కనుమరుగవుతోంది?

ఇంకెంతసేపు ... రెండుగంటలు ఓపిక పడితే సరి. ఈపద్మ వ్యూహంలో నుంచి బయటపడుతుంది తను. చాలీ చాలని జీతంతో తీరని సరదాలకు స్వస్తి చెప్పుతుంది. కరతలామలకమైన కమ్మని జీవితం మొదలుపెడుతుంది తెల్లవారుతూనే...

రమ్యమైనవాడవా—ఒక
రథము తెచ్చినాడు.
విరుగు మూడవమ్మ—నీ
బెదురు మానవమ్మ—

అంటూ వినిపించింది దూరంగా.

అటువైపు మళ్ళీ ఓ వెయ్యి, కాలూ లాపిన చేసి మెడను గట్టిగా కౌగలించుకొన్నాడు బుజ్జి నిద్రలో. 'పిచ్చివెధవ. తనంటే ప్రాణం. క్షణంకూడా విడిచి ఉండలేడు. మొన్న అంత ప్రమాదంగా ఉండి తను కృష్ణమూర్తిగారి ఆస్పత్రిలో జేరినప్పుడుకూడా తనతోపాటే ఒక్కడే తిని పడుకొన్నాడుగాని వదిలి మాత్రం ఉండలేకపోయాడు.' ఆప్యాయంగా రాయిలా నిమిరి, గర్వంగా తన గుండెకు హత్తుకుందామె. అంతలో గుండె ఝల్లుమంది. 'అయితే రేపెలా?'

'విరుగు మూడవమ్మ—నీ
బెదురు మానవమ్మ'

అంటూ మళ్ళీ వినిపిస్తోంది.

'అవునమ్మా. దగ్గర దోవలో... మరి...తేళ్ళూ, ముళ్ళూ ఉంటాయిగా...' అంటున్నాడు బుజ్జి. కలవరిస్తున్నాడు కాబోలు.

తోటవాని కొడుకులిద్దరు, దగ్గర దోవన వెళ్దామనుకున్నందుకు తేళ్ళు పాములున్న బాటమీద, దొంగలుండేచోట నడవవలసివచ్చింది. దూరమైనా చక్కని బాటపై నడవడమే వివేకం...

అంతేనా?

బుజ్జిలాగే తనుకూడ దగ్గరదోవల్లో కష్టాలుంటాయని నమ్మడమేనా? చుట్టు త్రోవ ప్రయాణంతో జీవితం వ్యర్థం చేసుకొనడం వివేకమా?

'రమ్యమైనవాడవా—ఒక
రథము తెచ్చినాడవా...'

అంటూ మళ్ళీ వినిపిస్తోంది పాట.

'పీడకలలా జరిగిన జీవిత నాటకానికి రేయి తుది ఘట్టం కావాలి!' దృఢంగా అనుకొంది పార్వతి. అనిశ్చిత స్థితిలో ఆందోళనా భరితమైన అసందంలో భయాన్ని మాటుపెట్టలేదుకు నాటి మాటకి అనుకొంటూందామె.

కర్మకాలం కలిసిరాక పుట్టిన తన నేరానికి ఇరవై ఏడేండ్లు ... శిక్ష అనుభవించింది తను. ఊహ వచ్చిన దగ్గర్నుంచి, లోటు ... ధనం ... ఏవేవో ... అందుకనుగుణమైన అభిప్రాయాలు కలగసాగాయి. మనసులో అప్పుడప్పుడు పిచ్చిగా ఏ కోటీశ్వరుడో వచ్చి తనని ప్రేమించి పెళ్ళాడితే బాగుండు అనుకొనేది. కాని వాస్తవంలో తానెంత కలలు కనినా, కట్నం లేనిదే ... గడవదు. అందుకు సాహసించగల స్తోమతు లేదు నాన్నకు. ఒక ... నెలకు సంపాదించే రెండువందలతో తిండానికి, ఉంటానికి పోగా ఏమి మిగల్చగలడు నాన్న. ఉన్న ఎకరన్నర మాగాణి అక్కయ్య పెండ్లికి, ... అన్నయ్య చదువుకు చెల్లిపోయాయి. ... చదువు ముగించి ... ఉద్యోగం

# వయసు చెడ్డది

పెళ్ళికెదిగి తనూ, చెల్లి...అమ్మకు నాన్నకు గుండెలమీద కుంపట్లున్నట్లే అనిపించింది.

పెళ్ళికెదిగిన తామిద్దరిని చూచి పంచలించే గుండెల్ని చిక్కబట్టుకో గలిగాడు నాన్న, వాళ్ళాఫీసులో క్రొత్తగా టెంపరరీ వేకెన్సీలో చేరిన ఓ కుర్రాణ్ణి చూసి, పిల్లల పెళ్ళిళ్ళంటూ అమ్మ తొందర చేసినప్పుడల్లా ఆయనేదో అజ్ఞాతమైన ధైర్యంతో సంతృప్తిగా ఆమె నూరడించేవాడు. కాని కొన్నాళ్ళ తర్వాత ఆయనలో ఏదో ఆందోళన గోచరించ సాగింది. ఓనాడు అమ్మతో అంటున్నాడు. 'మా ఆఫీసులో కుర్రాడంటినే...అదేనే శంకరం. అతని సర్వీసు అయిపోనున్నదే. నా కదే చింతగా ఉంది', ఆయనలాగే నాల్గు పొర్లసగా, 'పోనిండి, ప్రాప్తం లేనిది ఏదీ సమకూరదు.' అంది. అప్పుడు ధైర్యం చేసి, అమ్మ ఒంటరిగా ఉండగా చూసి నెమ్మదిగా ప్రస్తావించింది తను.

'అమ్మా! అంతగా దిగులు పడుతున్నారే, మా పెళ్ళిండ్లంత ప్రాణ మీదికొచ్చిన అవసరమా అమ్మా!'

'ఓయ్యో! కాదుటే తల్లీ! పేటలో అందరు పిల్లలకు పెళ్ళిళ్ళెప్పుడు చేస్తావమ్మా అంటుంటే చెప్పలేక నానోరు వెప్పిపుట్టి పోతుందే...'

'మా పెళ్ళితో వాళ్ళకేం అవసరంట?' కోపంగా అంది తను.

'కాదమ్మా! వో పద్ధతి, సాంప్రదాయం ప్రకారం అందరం పోవాలి కద మరి. పోనప్పుడు మరి అడిగారనుకొంటే ఎలా. ఈడొచ్చిన పిల్ల ఎక్కడుండాలో అక్కడే ఉంటే మర్యాద.'

'అమ్మా!అవన్నీ పాతకాలపు మాటలే. ఈ కాలంలో, ఆడ, మగా సమానంగా చదువుకొని సంపాదించుకొని బ్రతుకుతుంటే ఇంకా ఆ మాటల కర్థమేమిటి? అయినా ఇప్పుడు పెళ్ళి పెళ్ళంటూంటే నాన్న డబ్బెక్కడినుంచి తెస్తాడు. అప్పో సప్పో చేద్దామన్నా తాకట్టు పెట్టేందుకు కూడ ఏమీ లేదు...'


'అయితే ఇంతకూ నీవనేదేమిటి?' అంది అమ్మ అయోమయంగా. ఇక నెమ్మదిగా అసలు విషయం బయట పెట్టడం మంచిదనిపించింది. 'పెళ్ళి కొచ్చి ముంత దాచడమెందుకు?' 'అది కాదమ్మా! నాతోటి వాళ్ళంతా చక్కగా కాలేజీలకెళ్ళి చదువుకొంటుంటే నాకిప్పుడీ పెళ్ళెందుకమ్మా! అమ్మా! నన్ను కాలేజీలో చేర్పించండే! చదువుకొని, అదృష్టం బాగుంటే ఏదైనా ఉద్యోగంలో చేరి నా కాళ్ళమీద నేను నిలబడతాను. మీకూ ఇంత ఆసరాగా ఉండగలుగుతాను. పరిస్థితులన్నీసరిగా ఉంటే, కల్యాణం వరకన్నా వెదకేసుకొన్నాక పెళ్ళి మాట తలపెడితే బాగుంటుంది.?'

ఫకాలున నవ్వింద మ్మ. తలచుకొంటే తనకూ్కడ నవ్వు వస్తోందిప్పుడు. పెద్ద చదువులు చదవాలి, అందమైన మేడలో ఉండాలి, కార్లలో తిరగాలి అన్న తన కోరికలు దాచిపెట్టి, తాను విన్పించిన వాదంలో ఏదో చిన్నతనపు అమాయకత్వం స్ఫురిస్తోందీనాడు. పైచదువులు పెళ్ళికంటే చౌకా? చదివినా ఉద్యోగం దొరుకుతుందన్న నమ్మకమేదీ? ఏదో ఆఫీసులో క్లర్కుగానో, స్కూల్లో టీచరుగానో ఉద్యోగం దొరికినంతమాత్రాన తన కోరికలు తీరతాయా? ఊహలు నిజమౌతాయా?

ఓ రోజు ఆనందంతో కళకళలాడుతూ, వెంట ఓ పాతికేళ్ళకుర్రాడితో ఇంటికి వచ్చారు నాన్న. అతనికి సర్వీస్ కమీషన్‌నుంచి అదే ఆఫీసుకు పోస్టు చేస్తూ ఆర్డరు వచ్చిందట! ఆనందమంతా నాన్నదే అయింది. అప్పటికి తనేదో నవల చదువుతూ నిద్రపోయి, ఇంకా లేవలేదు.

అంతలో చెల్లి వచ్చి నిద్రలేపింది తనను. కమ్మని కలల్లో కదలుతూ గాఢంగా నిద్రిస్తున్న తను చిరాకుపడి లేచింది. ఆకలి గొన్నవాని చేతిలోని ఆకు గాలి తాకుకు తిరగబడ్డట్లనిపించింది... ఎంత చక్కని, హాయైన కల! చక్కని ముఖ వర్చస్సుతో, చురుకైన చూపులతో వో స్ఫురద్రూపి...తన భర్త... సాదరంగా నడుముచుట్టూ చేతులేసి నడిపిస్తుంటే వో.పసిడిపాప తన చిటికెన వ్రేలందుకొని నడుస్తుంటే, పాలరాతి గచ్చుమీద పరచిన తివాసీలమీద సుతారంగా నడిచి వచ్చి కారులో కూర్చొంది. భర్త పరదాగా డ్రైవ్ చేస్తూంటే. ఆవరణలోని పూలమొక్కలు గుబాళించే సువాసనలు పీల్చి మత్తుగా కదిలిపోయింది కారు ... ఎక్కడికో...అంతలోనే పానకంలో పుడక.

నిద్రమత్తులో చెదిరిన వెంట్రుకలతో నలిగిన బట్టలతో ఉన్న, తన ఆకారం, అవయవ సౌష్టవం, తన నాకర్షించాయట. తన నిద్రమత్తు యౌవన భారంగా తోచిందట! తర్వాత చాలా



పోర్చు తనతో అన్నారు. నిజంగా తాన ప్పుడు చక్కని ముక్కలా ఉండేది. నల్లగా వత్తుగా, పిరుదులు దాటే జడ, వెంట్రుకలు నలువైపుల కప్పగా నడుమ మబ్బుల్లో చంద్రునిలా మొగమూ ... ఆమె బుగ్గలు వెచ్చగా అనిపించాయి. ఆ చక్కదనమంతా ఏమై పోయిందో! సంసారంలో బడ్డాక ఇంకా చక్క దనమా? నిట్టూర్చిం దామె.

నాన్న ఆ మాటే మాట మాట్లా డుతూ — అతని పుట్టు పూర్వోత్త రాలన్నీ పరిశోధించి, ఏదో దూరపు బంధు త్వాన్ని పెల్లగించి, వరుసలు కట్టి, తామిద్దరికి ముడిపెట్టి—తేలికపడి నిట్టూర్చాడు. శంకరం—పార్వతీ భార్యా భర్త లయ్యారు. కలలన్నీ కల్లలని తెలుసు కొని కఠిన సత్యాలతో కాలక్షేపం చేయ సాగింది తానక్కడినుంచి.


రమ్యమైన వాడగా—ఒక
రథము తెచ్చినాడగా
ఎదురు చూడవమ్మ—నీ
బెదురు మానవమ్మ...

మళ్ళీ వినిపిస్తోంది అదే పాట.

పెళ్ళైన క్రొత్తలో, ఆ రేయిలోని ఆనందం—అందులోని ఆప్యాయత, అనురాగం, తనను ముగ్ధపరచి సంతృప్తి నిచ్చాయి. అమాయకంగా ఆదరిస్తూ తనంటె ప్రాణంపెట్టే భర్తకన్నా స్త్రీకి ఏ సంపదేముంటుంది. రెండు సంవత్సరాలు గడిచేసరికి పెద్దవాడు పుట్టాడు. ఆయన ఉద్యోగం స్థిరపడింది, అంత వరకు మనసేం లోటనిపించింది.

కాని, వాణ్ణి కని తను చాల నీరసించింది. రెండుసందులు ఖర్చయ్యాక తాను మనిషయింది. అనారోగ్యమే అంతంత మాత్రమయితే ఆ పిల్లవాడి


తీవ్రమైన బెణుకునొప్పి నిమిషాలలో పోయింది!



అమృతాంజనం

ప్రభావం వల్లనే!

బెణుకులు, జలుబులు, తలనొప్పి కండరాలనొప్పి—వీటిని చప్పున చల్లగా తగ్గించుకోండి. బాధగా ఉన్న చోటుమీద అమృతాంజనం రాయండి. వెంటనే గుణం ఇస్తుంది. 75 సంవత్సరాలపైగా ఇంటింటి దీపమై వెలుగుతోంది అమృతాంజనం! ఎప్పుడూ ఒక సీసా దగ్గర ఉంచుకోండి. అమృతాంజనం ఆదాచేసే పెద్ద సీసాలలోనూ, చిను డబ్బాలలోనూ కూడా దొరుకుతోంది

అమృతాంజనం 10 ఔషధాల కలిసినది. నొప్పులను, జలుబులను తప్పక, చల్లగా తగ్గిస్తుంది.




అమృతాంజన్ లిమిటెడ్,
మదరాసు - బొంబాయి - కలకత్తా
న్యూఢిల్లీ - హైదరాబాదు - బెంగళూరు.

శోషణ! వాడి పాలఖర్చు నెలకు ఇరవై. నెల జీతంలో ఏడవ వంతు, వానికిరోగాలు, మందులు, డాక్టరు బిల్లులతో ప్రాణం విసిగి పోయింది. కొడుకు పుట్టిన ఆనందం వాడి కొర్లోనెల వచ్చేసరికి హరించి పోయింది. అవును మరి. వచ్చిన ఆదాయమంతా వాడి మందులఖర్చుకే సరిపోనప్పుడు ఇంకెక్కడ ఆనందం? నగా నట్రా కొన్నదూ లేదు. అనువైన చీర కొనాలంటె అశ్వమేధ యాగం ...

ఆమెలో నిద్రాణమై ఉన్న ఊహలు తిరిగి మేల్కొన్నాయి. ప్రోడైన ఆశలు తిరిగి చిగిర్చి ఆమె అంతరంగంలో తుఫాను గాలుల్ని వీచ సాగాయి. చక్కగా సమకూరిన సంసారాల్ని చూచినప్పుడల్లా ఆమెలో...వారి అదృష్టాలపై కలిగిన... అసూయ...అణచి ఉంచిన అసూయ ఉవ్వెత్తుగా పెల్లుబికింది. కడుపు నిండడం తప్ప సంతృప్తి నెరుగని సంసారంపై అసహ్యం జనించింది. రకరకాల చీరలు కావాలని, నగలు కావాలని, లోటే లేక జీవితం పూలబాటలా సాగిపోవాలని, కోరుకున్న కోరికలన్నీ కోడె త్రాచులై పడగెత్తి కళ్ళెదుట కరాళ నృత్యం చేస్తూ కసి తీర్చుకొంటున్నాయి.

చిన్నప్పట్నుంచీ తనకూ ప్రక్కింటి ప్రమీలకు ప్రాణానికి ప్రాణంలాంటి స్నేహం. వాళ్ళనాన్నకు కలప వ్యాపారం. గవర్నమెంటు తరపున రోడ్లు వేయించడం, బ్రిడ్జిలు కట్టించడం వంటివి చేయిస్తాడట. నాకు ఊహ తెలిసింతర్వాతనే వాళ్ల నాన్న మా ప్రక్క పెంకుటిల్లుకొని డాబా వేయించడం, ఆ తర్వాత మేడ, చుట్టూ తోట, ఆ తర్వాత కారూ ... అవన్నీ చూచినప్పుడెల్లా మా నాన్న ఊసూరని నిట్టూర్చేవాడు.

ప్రమీల స్నేహం తన దృష్టిలో ఆమెకో ఉన్నత స్థానాన్ని కల్పించి పెట్టింది. తను ప్రమీలతో వారానికో సారన్నా కారులో వెళ్లి క్రొత్తగా విడుదలైన సినిమాలు చూసొస్తుంది. అన్నయ్య దగ్గర్నుంచి, చిన్న చెల్లెలి వరకూ తన అదృష్టానికి అసూయ పడే వారే.

# వయసు పెద్దది

ఇక పండుగ పబ్బాలకు వాళ్లింట్లో జరిగే వైభవానికి తనను తానే మరచి, ఏదో పనిపెట్టుకొని అక్కడే గడిపేది. వాళ్లిల్లు వదిలి తను యింటికి రావడం స్వర్గాన్నుంచి నరకానికి పోవడమే. వార్ధక్యపు సహనానికి పడుచుదనపు పరవళ్లకు ప్రచ్ఛన్న యుద్ధం తమ యింట్లో నివాసం.

ప్రమీల అన్న ఒకతనెక్కడో దూర దేశంలో చదువంతా అయిపోయి, ఏదో చేస్తున్నాడట! మా నాన్న చెప్పించిన చదువు అతని చదువును, అతను చేస్తున్న పనిని ఊహించనే లేకపోయింది. అప్పుడప్పుడతను తమ ఊరు వచ్చినపుడు తమ వీధంతా అతన్ని ఒక మహా పురుషునిలా చూచేది. అతని చదువు, ఆస్తి, అంతస్తు...అన్నీ అతన్నధికుణ్ణి చేశాయి మరి!

అతను వచ్చినప్పుడల్లా తనకేదో అనిర్వచనీయమైన ఆనందం, ఉత్సాహం కలిగేవి. అతనుకూడ తమతో చనువుగా కబుర్లు చెప్తూ, సినిమాలకు, షికార్లకు తీసికెళ్తూ కవ్విస్తూండేవాడు. అయినా అతనిదృష్టి నాకర్షించాలనీ, అతని మెప్పు పొందాలని, ఏవేవో చేసేది తను. ఏవేవో మాట్లాడేది. ఎప్పుడన్నా అతను ప్రశంసిస్తే, ప్రశంసగా చూస్తే చాలు, గాలిలో తేలిపోయేది. అతని పెళ్ళన్నప్పుడు...తన హృదయమెలా కుమిలి కుమిలి కృశించి భస్మీపటలమైందో ... తనకు తెలుసు. అంతే! ప్రమీల ఎంత బ్రతిమాలినా పెళ్లికి వెళ్లలేక పోయింది. అతను కూడ ఎంతో బ్రతిమాలాడు. రానందానికి చేత కాకపోయింది తనకు. నోరు తెరిస్తే మాట రాకుండ కట్టుతెగిన వెల్లువలా ప్రవహించేలా ఉంది తనలో దుఃఖం. నిండుగా నిండి గుండెచుట్టూ గడ్డ కట్టేసుకుంది ఆ దుఃఖం. ముఖమంతా నవ్వు పులుముకొని, తలవంచి, అడ్డంగా ఆడించింది తను రాలేనని. అంతే

అతను పెళ్ళై భార్యతో సహా వచ్చాడు ఇంటికి. అంతకాలంగా యింటికి రావడం యిష్టం కాకుండా వాళ్లింట్లో తిరిగి, వాళ్లింట్లోని తన స్థానాన్ని మహా అదృష్టంగా భావించినదాన్ని నాకా రోజు వాళ్లింటికి వెళ్లాలనిగాని, క్రొత్త పెళ్లికూతుర్ని చూద్దామనిగాని అనిపించ లేదు తనకు. అమ్మతోబాటుగా భోజనానికి వెళ్లినపుడు ప్రమీల బలవంతాన లోనికి తీసికెళ్లి వాళ్లవదిన్ని పరిచయం చేసింది. ఆమెను చూసింతర్వాత తనకిక దుఃఖం ఆగలేదు. భోజనానికి ఉండలేక తిరిగొచ్చేసింది.

అతనెంత చాయగా ఉంటాడో ఆమె అంత నలుపు. అతనిదెంత తీరైన ఆకారమో, ఆమె అంత అనాకారి. ఊళ్లో పిల్లలంతా ఎగతాళి చేస్తున్నారని, ఆ అమ్మాయి వీధిబడిలోనే స్వస్తి చెప్పిందట చదువుకు. అయినా, అగర్భ శ్రీమంతుల ఆడపడుచు కనుక పసిబొగ్గయినా మాణిక్యంలా చెల్లిపోయింది.

వాళ్లకూ తమకూ ఎక్కడ సామ్యం? అందని పండ్లకు అర్రులు సాచినట్లు అతను తనను వరిస్తాడని ఆశించడమేమిటి? తమకిద్దరకు [illegible] కున్నా, ముడి పడుతుందని ఎవరను కున్నారు! ఎవరూ అనుకోనిది జరిగేందుకిదేమన్నా కల్పనా కావ్యమా? నెమ్మదిగా తనను తనే సంతృప్తి పరచుకొంది.

తీర నవ్వు డాలించడం అవివేకం, అపరాధమేమో కూడ. అతి యాసలోని అగాధాల్లో అట్టడుగున పడి అనుభవించేటప్పుడు, వృథాగా ఆందోళన చెందవలసి రావడమే...బహుశ పాప ఫలమేమో. నరక వేదనంటే అదేనేమో! ఏ. కోరికలే దుఃఖానికి మూలం... జీవితంలోని ఆశామోహాలు భగవంతుని పరీక్షలోని చిక్కు ప్రశ్నలు ... అనుకొనేది వేదాంతిలా చూస్తూ.

సరే రెండోవాడు పుట్టాడు—అప్పటి వరకూ అడపాదడపా కొత్తసారైనా సినిమాకెళ్లే వాళ్లమేమో, ఆ రెండు రూపాయలుంటే వాడికే నాల్గురోజులు మందుకౌతాయన్న ఆలోచనలూ పుట్టాయి. అయినా స్థితి ఏమంత బాగా లేదు. ముప్పూటలా, మూడు [illegible], పెద్దా పగలంతా ఆఫీసులో చేసే చాకిరికి చిక్కి సగం అయిపోయాడు. సగ

బెట్టు జాస్తి కావడంవల్లనో ఏమో దగ్గు ఆయాసం పట్టుకొని, నాలుగు వందలు వదిలినా నదల్లేదు. ఎక్స్‌రేలని, రక్తపరీక్షలని, మాత్రలకు, ఇంజక్షన్లకూ పీల్చి పైగా నూరురూపాయలు ఏమాయి చేసి తగ్గుతుందని ధైర్యం చెప్పారు డాక్టరుగారు!

దరిద్రం తన వాళ్ళనుకూడ దూరం చేస్తుంది. ఆ లేమిలో, కన్నతల్లి కాలేక కఠినశిలే అయింది తను. పిల్లలు జబ్బుతో మూలుగుతూంటే అసహ్యించుకొంది. భర్త బడలి యింటికొస్తే పాడు పీడ, అనుకొంది. ఈ బ్రతుకులే గోరీల బ్రతుకులని శపించుకొంది. ఆకలితో అప్పురుమంటూ దగ్గరకొచ్చిన పిల్లకు పాలు గుడుపలేని నిస్సహాయ స్థితిలో, పాలడబ్బా కొనలేని నిక్కృష్ట పరిస్థితిలో, విసుగుకపడి కసితీర్చుకొని తన బలహీనతను మరుగు పర్చుకొంది. కన్నకడుపులో ప్రేమలు కదిలినా, దగ్గరికి తీస్తే ఏం కావాలని మారాం చేస్తాడోనని భయపడి గుండెను బండ చేసుకొంది. కళ్ళు ధారాపాతంగా వర్షిస్తున్నాయామెకు. అగని ఆవేగంతో వెక్కుతూ దుఃఖం దిగ మ్రింగింది. మ్రింగలేక ఉక్కిరి బిక్కిరయింది. ఆ పశ్చాత్తాపంలో ఉప్పొంగింది తల్లిప్రేమ. అప్రయత్నంగా చేతులు ప్రక్కలోనున్న పసివాడిని పుణికాయి. ఆ స్పర్శలో ఏదో క్షణికమైన ఆహ్లాదాన్ననుభవించింది పార్వతి. ఆమె మనసులో ఏదో, నైశ్చల్యం, నైర్మల్యం కలిగాయి. ఆలోచనలన్నీ అంతరించి పోయాయి. సర్వస్వసృష్టి లయం పొంది పరమాత్మలో లీనమయినట్టయింది.

'రమ్యమైనవాడా—ఒక
రథము తెచ్చినాడు.' అంటూ విన్పించసాగింది మళ్ళీ. ఆమె సమాధి భగ్నమైంది. తిరిగి పేట్రేగాయి ఆమెలోని ఆలోచనలు.

ఆ వీధిలో పార్వతంటే అందరికీ ఏదో అభిమానం. ఆ వీధంతా కంసాలిండ్లే. ఆ యిండ్లమధ్య చాలీ చాలని జీతంతో పొదుపుగా, పరువుగా సంసారం చేసే ఆమె, సహనానికి సజీవ ప్రతీకగా, సంతృప్తికి సరియైన ఉదాహరణగా ప్రతిష్ఠ సంపాదించింది. ఆమెకున్న ఆభరణమల్లా శీలమొక్కటే: అందుకే ఆ వీధంతా ఆమె నభిమానిస్తుంది. కష్టానికి సుఖానికి చేతగాకున్నా, మాటతోనైనా, అండగా ఉంటారామెకు. నాలుగ్గోడల మధ్య ఎలా ఉన్నా బయటివారు చూచేందుకు తానొక ఆదర్శపరుని భార్య. ముగ్గురు బిడ్డల తల్లి. అలాంటి స్థితిలో...

ఎదురు చూడవమ్మా—నీ పెదదు మానవమ్మా ... అంటోంది దూరంగా పాట. ఎక్కడో లౌడ్‌స్పీకర్లు బాగు చేసుకొంటున్నట్లున్నారు.


జీవితం ఒక మేడిపండు. కన్పించినంత నిగ్గుగా అన్పించదది. ఆ వీధిలో ఉన్న ప్రేమ ప్రఖ్యాతులు తన ఆశలు నెరవేర్చుతాయా? తనకూ వో యిల్లు, వాకిలి కావాలి. నగా నట్ర కావాలి. ముద్దూ ముచ్చట తీరాలి. వచ్చేది శ్రావణ మాసం, కాదు. తన కవమానం. తలపుకొచ్చినప్పుడల్లా ఆక్రోశం. ఆమె గుండె వేగం హెచ్చింది. ఛీ. ఈ నిస్సప్పు జీవితం తాననుభవించ లేదు. తనికక విముక్తి కావాలి.

రుక్మిణమ్మా! రుక్మిణమ్మా!!
కృష్ణమూర్తితో నీవు
కులికెనమ్మా!

మళ్ళీ మొదటినుంచి విన్పించసాగింది పాట. పార్వతి ఆలోచనలన్నీ అటే సాగాయి. అది తనకు హెచ్చరిక కాదు గద! అవును. అదృష్టం వెన్నుతట్టి ప్రోత్సహిస్తోంది. తానిక బలహీనతలన్నీ అణచిపట్టి అడుగు ముందుకు వేయాలి! సూటియైన చుట్టుతో తాను గమ్యం చేరుకోలేదు. ఇప్పటికే అలసిన తనకింక అంత వోర్పు లేదు. ప్రమాదాన్నీ దాటి దగ్గరి త్రోవనే సాగిపోవాలి. బరువు బాధ్యతలే కాక, బ్రతుకులో సౌఖ్యమూ, సంతోషమూ కూడ ఉన్నాయని తెలిసి, అవివేకంగా అశ్రద్ధ చేయడం...

ఆలోచనలతో తల దిమ్మెక్కిపోయింది. ఏదో అలసట ఆవహించింది. కనులు వాలిపోయాయప్రయత్నంగా. తనకు తెలీకుండానే నిద్రలోకి జారిపోయిందామె. ఆ కలత నిద్రలో ఏవేవో కలలు...తన నెవరో తరుముతున్నారు. భయంతో బలం కొద్దీ పరుగెత్తిపోతోంది...ఎవరో తనను ఆప్యాయంగా చేయందిచ్చి నడిపిస్తున్నారు...ఎదురుగా ప్రవాహం, అవతలికి వెళ్ళాలి, కాలవ దాటేందుకు చిన్న కర్ర వంతెన, ప్రక్కన ఆసరాగా ఏమీలేదు, పట్టుకునేందుకు, దాటడానికి భయం వేసింది. అయినా ముందుకు నడిచి, అడుగులో అడుగు వేసుకొంటూ పోతోంది, క్రింద ప్రవాహం, నెమ్మదిగా అల్లిబిల్లి తిరుగుతూ సాగిపోతోంది, చటుక్కున కళ్ళు తెరిగా యామె కా నీళ్ళను చూడగానే. పెద్దగా కేకవేసి నడిపోయింది...కారుని బాక్ హవుస్‌లోకి ప్రవేశించబోయింది.

'అమ్మా!' నో వికారవేదన వెంట వో పదేళ్ల పిల్ల...మొఖం చిట్లించుకొంటూ పోబోయింది తను.



'దిక్కులేని వాణ్ణమ్మా!' దీనంగా పలికాడా బిచ్చగాడు. విసురుగా హాండ్ బాగ్ తెరిచి నిర్లక్ష్యంగా పారేసింది చేతి కొచ్చిన నోటు.

'డబ్బెందుకు తల్లీ...ఆకలిగా ఉంది. ...అన్నం పెట్టించండి ... నాల్రోజుల బట్టి అన్నం లేదమ్మా మా నాన్నకు.' అంటోందా పిల్ల. ఎవరో మంచి కుటుంబానికి చెందిన వాళ్లలాగే ఉన్నారుపాపం!

తను నివ్వెరపోయింది. డబ్బెందుకు తల్లీ!... డబ్బు వద్దు అంటుందా తల్లీ!...ఆమె చెవుల్లో మళ్లీ మళ్లీ ప్రతిధ్వనించాయి. ఆ కంఠస్వరం తనకు పరిచితమైనదిగా తోచింది ... పూర్వ స్మృతులేవో కదిలాయామె మనసులో...పరి క్షగా చూచిందామె ఆ పిల్ల ముఖంలోకి...

ఆ పిల్ల...తన కుమార్తె శశికళ... ఆ ప్రక్కనే తన భర్త...

ఒక్కసారిగా వీచుకుంది గాలి. ఒళ్లు కంపించింది. హాండ్ బ్యాగ్ కాలి మీద పడింది. ఆ రిక్షాలో ఒక్క క్షణం నలిగిపోతోంది...

'అమ్మా!' బలంకొద్దీ అరిచింది...

నిద్ర పట్టిపోయి కళ్లు తెరిచిందామె నెమ్మదిగా. మూల్గుతూ, కాళ్లు చేతులు విదిలిస్తూ అటూ యిటూ పొర్లు తున్నట్టు గమనించి, ఒక్కసారిగా లేచి కూర్చుంది అయోమయంగా. మంచం మీద కూర్చుని తనవైపే తిరిగి, నిశ్చేష్టులైనట్టు చూస్తున్నారాయన. ఆయన చేతిలో నోట్ల కట్టలు! అర్థంకాక తెల్ల బోయి చూసిందామె.

# వయసు చెడ్డది

'నీకోసమే పార్వతీ. నీకోరికలు తీరడానికి లంచం పట్టడం కన్న మార్గం కన్పించలేదు. నిజాయితీకి సుఖం లేదు పార్వతీ...' ఏదేదో అంటున్నారాయన. తనకేదేం విన్పించడం లేదు.

బయట కొద్దిదూరంలో కారు హారన్ మాత్రమే విన్పిస్తోంది ఉండి ఉండి. ఆమె హృదయం స్తంభించినట్లయింది. తెలుపు గ్రుడ్లతో ఆ నోట్ల వంక అలాగే చూస్తుండిపోయింది. శంకరానికదేం అర్థం కాలేదు.

'పార్వతీ...ఏమిటి పార్వతీ...' కలలోలా విన్పిస్తోందాయన మాట. 'పార్వతీ ...పార్వతీ' అంటూ ఆదుర్దాగా లేచివచ్చి దగ్గర కూర్చుని తనను చేతిలోకి తీసుకొన్నారు. తనకంతా తెలుస్తూనే ఉంది. కాని నోటమాట రావడం లేదు. ఏవో అదృశ్య హస్తాలు తన సర్వాంగాలూ నొక్కిపట్టాయి.

బయట కారు హారన్ విన్పిస్తోంది... మళ్లీ...మళ్లీ.

రమ్యమైన వాడవా—ఒక
రథము తెచ్చినాడవా.... అంటూ పాట దూరాన్నుంచి విన్పిస్తోంది.

'పార్వతీ! ఏమైనా పీడకల వచ్చిందా? అలా చూస్తావేం పార్వతీ!' ఆదుర్దాగా అంటున్నాడు భర్త.

ఆమె పిచ్చిదానిలా అస్థిరంగా అయోమయంగా చూస్తోంది నడి సవ్వడిలేని ఆ నిశిరేయిలో ఆ పాట...ఆ కారు హారన్...

ఇటు భర్త పిలుపు ఆమెను బలంగా తనవైపుకు ఆకర్షించుకొంటున్నాయి. ఆ తాకిడికి తాళలేని ఆమె హృదయం ఆవేగంగా...మరెంత ఆవేగంగా స్పందిస్తూ పరుగెత్తసాగింది, క్రమంగా ఉధృతమవు తున్న ఆ సంఘర్షణ కామె వణికిపోతూ కొయ్యబారి, తెలుపు గ్రుడ్లతో వాలిపో సాగింది. ఆత్రంగా ఆమెను తన చేతు ల్లోకి తీసుకొని నెమ్మదిగా పరుండబెట్టి సైకిలు తీసుకొని బయటకు పరు గెత్తాడు శంకరం.

వాళ్ల నాన్న అరుపులకు పిల్లలంతా లేచి కూర్చున్నారు. ఇంతా అయో మయంగా వుంది వాళ్లకు. అమ్మ! అంతవరకు బాగానే ఉండి, అందరికీ, అన్నం పెట్టి, తాను తిని పడుకొన్న అమ్మకు ఆకస్మికంగా ఇంత జబ్బు రావడం వాళ్లకు భయం కల్గించింది, తల్లి దగ్గరకు చేరి, తట్టి పిలుస్తూ పెద్దగా ఏడవసాగారు.

ఇంటిలో అపశృతి నాదాల్లో వాళ్లు మేలుకొని అక్కడకు చేరారు. కాని, పరి స్థితి అర్థంకాక చూస్తుండి పోయారు. ఇద్దరు వయసు మళ్లిన స్త్రీలు మాత్రం తమకు తెలిసిన చిట్కాలు ప్రయోగించ సాగారు.

ఓ అరగంట పోయాక డాక్టరును వెంటబెట్టుకొని ప్రవేశించాడు శంకరం. డాక్టరు పరీక్షించి, ఏవో ఇంజక్ష న్లిచ్చాడు. కొద్దిసేపటితర్వాత కళ్లు తెరిచింది పార్వతి. ఆమె చాలా బల హీనంగా ఉంది. కోలుకునేందుకు మందిస్తున్నాను, అయినా ఆమెనేమీ మాట్లాడ నీయ వద్దు' అన్నాడు డాక్టర్ మరోమందు సిరంజిలోకి ఎక్కిస్తూ.

కన్నీరు కారుస్తూ, ఏదో చెప్పాలని, బలహీనంగా పెదవులు విప్పబోతున్న పార్వ తిని వారిస్తూ, 'నాకంతా తెలుసు పార్వతీ. ఇప్పుడేం చెప్పవద్దు'-అన్నాడు శంకరం తలవైపున కూర్చుని, ఆమె చెంపలు నిమురుతూ. 'అమ్మా!' అంటూ మంచంమీదకు చేరిన పిల్లలను హృద యానికి హత్తుకొందామె. ఉప్పొంగిన సంతృప్తి, సంతోషం ఆమె కళ్లల్లో ఉబికాయి. ప్రవహించే కన్నీటిని ఆర కడదా నెమ్మదిగా కళ్లు మూసు కొందామె. ●

మనం చంద్రుని మీదికి పంపిన రాకెట్టేనండి. కొద్దిదూరంపోయి వెనక్కి హఠాత్తుగా తిరిగి....

